# వైఎస్ఆర్-అన్నమయ్య
# వార్త
శుక్రవారం 21 ఫిబ్రవరి 2025


## గోడ పత్రికను ఆవిష్కరించిన మంత్రి

**రాయచోటి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

శ్రీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా గురువారం మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి బ్రహ్మోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఫిబ్రవరి 23 నుంచి మార్చి 5వ తేదీ వరకు రాయచోటి పట్టణంలోని గాంధీ బజార్ నందు ఉన్న వీరభద్ర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా మంత్రివర్యులు వీరభద్రస్వామి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**చిన్నమండెం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా అన్నమయ్య జిల్లాలో ప్రజలు వివిధ సమస్యలపై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి నియోజకవర్గంలో ఆయా ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రజా దర్బార్ కార్యక్రమాల నిర్వహించి ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో అన్నమయ్య జిల్లాలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇందుకు రెవిన్యూ అధికారులు కూడా భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధ్యతల సమస్యలను మంత్రివర్యులు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.



# గ్రామాల అభివృద్ధి చంద్రబాబు లక్ష్యం



దుద్యాల గ్రామంలో 10 లక్షలతో సిమెంట్ రోడ్డు కు భూమి పూజ చేసిన మంత్రి మండిపల్లి



సిమెంట్ రోడ్డు కు భూమి పూజ చేస్తున్న మంత్రి

**సంబేపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

గ్రామాలలు అభివృద్ధి ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు గురువారం సంబేపల్లి మండలం దుద్యాల గ్రామం పెద్ద జంగంపల్లిలో 10 లక్షలతో మంజూరైన సిమెంట్ రోడ్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రతి గ్రామంలో ప్రజలకు అన్య వసతులు కల్పించి వారి సంక్షేమానికి బాటిల్ వేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి ఎంతో వెనుకబడి ఉన్నాయని ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుమూల గ్రామాలకు సైతం రోడ్లు నిర్మించి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలవలు వీధిలైట్లు ఏర్పాటు చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకెళ్తుందన్నారు. దుద్దాల గ్రామంలో సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి గ్రామవాసులు పెద్ద ఎత్తున గజ మాలలతో స్వాగతం పలికారు. దుద్యాల గ్రామం పెద్ద జంగం పలుకు చెందిన రమణయ్య ప్రమాదవశాస్తు కాలు ఫ్రాక్చర్ కావడంతో ఆయన వైద్య ఖర్చులకు గానూ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఇది పేదల ప్రభుత్వమని పేదలకు అండగా ఉండే ప్రభుత్వం అని అన్నారు మెరుగైన వైద్యం పొంది త్వరగా కోలుకోవాలన్నారు.

**రామాపురం, లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి రాష్ట్రంలోని మారుమూల గ్రామాలకు సైతం మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తుందని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ ల మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలో గురువారం మండల కేంద్రంలో10 లక్షల నిదులతో నిర్మించబోయే సిమెంట్ రోడ్డుకు కొబ్బరికాయ కొట్టిభూమి పూజ చేశారు కుమ్మరిపల్లి పంచాయతీ నడిగడ్డ పల్లిలో 14 లక్షలు నిర్మించిన సిమెంట్ రోడ్డును ఆయన ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా మారుమూలపల్లెకు సైతం రోడ్డు సౌకర్యం డ్రైనేజీ కాలువలు వీధిలైట్లు ఏర్పాటు చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు ఎందుకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి సాయ సహకారాలు అందించాలన్నారు గత ప్రభుత్వం గ్రామాభివృద్ధి మరిచిపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి నోచుకోక వెనుకబడిపోయి ఉన్నారు రాబోయే వేసవి కాలంలో రాయచోటి నియోజకవర్గం వ్యాప్తంగా తాగునీటి సమస్య లేకుండా చేయడమే తమ లక్ష్యం అన్నారు అందుకోసం నీటి సమస్య ఉన్న చాలాగ్రామాలలో బోర్లు వేయడం జరిగిందన్నారు మంత్రికి తేనేటి విందు ఏర్పాటు చేసిన పట్టాభిరెడ్డి మండల కేంద్రంలోని సిమెంట్ రోడ్డు భూమి పూజ చేసిన అనంతరం రాష్ట్ర మంత్రి మండలికి టిడిపి నాయకుడు అయోధ్య పురం పట్టాభిరెడ్డి ఇంటి వద్ద తేనేటివిందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామాంజులు ఎంపీడీవో జాషువా ఈవోపీఆర్డి తెలుగుదేశం నాయకులు అయోధ్య పురం పట్టాభి రెడ్డి గాలివీటి సురేందర్ రెడ్డి చెన్న కృష్ణారెడ్డి అంజనారెడ్డి డాక్టర్ శ్రీనివాసులు సరస్వతి పల్లి సర్పంచ్ షేక్ మునీర్ భాష రామకృష్ణ గౌడ్ వెంకట్రామిరెడ్డి పప్పిరెడ్డి హరినాథ్ రెడ్డి ప్రదీప్ కుమార్ రెడ్డి రామాంజిరెడ్డి నాగ బసిరెడ్డి రాంబసిరెడ్డి దేవదర్శన్ రెడ్డి శివారెడ్డి ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటరింగ్ సభ్యుడు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### విజిబుల్ పోలీసింగ్‌తో

## ప్రజల చేరువకు పోలీసుశాఖ..!

- ప్రజాచైతన్యంతోనే నేరాల అదుపు..!
- చట్టపరిధిలో సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
- నూతన ఒరవడికి అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీకారం

**(అన్నమయ్య ప్రతినిధి – ప్రభాతవార్త)**



పోలీసుశాఖపై విశ్వసనీయతను ప్రజల్లో తీసుకొచ్చేందుకు విజిబుల్ పోలీసింగ్ వ్యవస్థను పటిష్టపరిచి ప్రజల చేరువకు పోలీసుశాఖను తీసుకెళ్ళాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్‌నాయుడు నిర్ణయించి ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకువస్తే చాలా నేరాలు అదుపులోకి వస్తాయని ఎస్పీ భావిస్తున్నారు. ప్రజల్లో పోలీసుశాఖపై నమ్మకం పెరిగే దిశగా విజిబుల్ పోలీసింగ్‌ను ప్రణాళికాబద్ధంగా అమలుచేయడం తదితర ప్రత్యేక చర్యలపై దృష్టి పెట్టారు. పట్టణాల్లోని, కాలనీలను పోలీసులు సందర్శిస్తూ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేయడం ద్వారా మంచి ఫలితాలుంటాయని భావిస్తున్నారు. జిల్లా పోలీసు యంత్రాంగానికి ఆధునిక టెక్నాలజీ వ్యవస్థను ప్రజలకు అందుబాటులోకి తీసుకెళ్ళేందుకు ఇప్పటికే అన్నమయ్య పోలీసు పేరుతో ఓ ఛానల్‌ను ప్రారంభించి నూతన ఒరవడికి ఎస్పీ శ్రీకారం చుట్టారు. చట్ట పరిధిలో సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వసనీయత పెంచేలా విధులు నిర్వర్తించాలని జిల్లాలోని పోలీసు యంత్రాంగానికి ఆదేశాలు కూడా జారీ అయ్యాయి. ఆయా పోలీసుస్టేషన్ల పరిధిలో నేరాలు తగ్గించాలని, శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజాసమస్యల పరిష్కారవేదికకు వచ్చే ఫిర్యాదులపై చట్టపరిధిలో సత్వర న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని, వికలాంగులు, మహిళలు, వృద్ధులు, బాధిత ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ పోలీసుశాఖ ప్రతిష్టను కాపాడాలని కూడా ఎస్పీ క్రిందిస్థాయి పోలీసుసిబ్బందికి సూచన లు ఇవ్వడం జరిగింది. క్రికెట్ బెట్టింగ్, నిషేధిత మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై, గ్యాంబ్లింగ్‌లు మొదలు అసాంఘీక కార్యకలాపాలతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఎమర్జెన్సీ హెల్ప్ నంబర్లు 100 లేదా 112కు డయల్ చేయడమో, సమీపంలోని పోలీసు స్టేషన్ల కు కాల్ చేయడమో లాంటి అంశాలపై ప్రజల్లో, యువతలో చైతన్యంతో పాటు జవాబుదా రీతనాన్ని తీసుకురావడం ద్వారా నేరాలు అదుపులోకి వస్తాయని గుర్తించిన ఎస్పీ ఇందుకు ప్రజల్లో చైతన్యం వచ్చేందుకు అవసరమైన చర్యలపై రానున్న రోజుల్లో దృష్టి కేంద్రీకరించే పరిస్థితులు నేర సమీక్షా సమావేశాల్లో క్రిందిస్థాయి సిబ్బందికి ఇస్తున్న ఆదేశాలు స్పష్టం చేస్తున్నాయి. విజిబుల్ పోలీసింగ్ అన్ని పోలీసుస్టేషన్ల పరిధిలో సక్రమంగా పనిచేస్తే అటు వివిధ నేరాలను అదుపు చేసేందుకు వీలుగా ప్రజలను చైతన్యపరచడంతో పాటు పోలీసు శాఖపై ప్రజల్లో నమ్మకం పెంచేందుకు పరిస్థితులు సానుకూలమవుతాయి. అలాగే కార్యా చరణ సక్రమంగా జరిగితే విజిబుల్ పోలీసింగ్ రూపకల్పన ఒక మంచి అద్భుతమైన ఆలోచనగా పోలీసుశాఖలో రూపుదిద్దుకుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్‌నాయుడును ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని చెప్పడంలో కూడా

# ప్రభుత్వ భూముల ఆక్రమణలకు విముక్తి

**రెండో రోజు ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు కూల్చివేత... మొన్న పీలేరు...నేడు రాజంపేట... ప్రభుత్వ భూముల రక్షణకై కలెక్టర్ కొరడా**

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

ప్రభుత్వ భూమి ఉందంటే చాలు అక్రమార్కుల కన్ను పడుతోంది. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆక్రమించేందుకు బరి తెగిస్తున్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించడం ఒక ఎత్తు అయితే, తమ సొంత ఆస్థి అన్నట్లు అమ్మి సొమ్ము చేసుకోవడం మరో ఎత్తు. అందుకు కొందరు అవినీతి అధికారుల అండదండలతో యదేచ్ఛగా ప్రభుత్వ భూములు అక్రమార్కుల పరం అయ్యాయి. అయితే ఈ ప్రభుత్వ ఆక్రమిత భూములను కొని బలి అయింది మాత్రం కొనుక్కున్నవారు. ప్రభుత్వ భూములు అని తెలిసి కూడ ఏదో ఒక నకిలీ పత్రంతో బురిడి కొట్టించి కోట్లకు పడగలెత్తారు. ఈ నేపథ్యంలోనే విచ్చలవిడిగా ప్రభుత్వ భూములను ఆక్రమించడం, ఇళ్లు కట్టడం, ప్లాట్లుగా వేసి విక్రయించడంపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి కొరఢా ఝులిపించారు. ఫలితంగా కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ భూములు అక్రమార్కుల కబంద హస్తాల నుంచి బయట పడ్డాయి. ఒక వైపు పేదలకు ఇళ్లు కట్టుకునేందుకు స్థలం ఇవ్వాలంటే ఎక్కడో కొండలు గుట్టలు తీసుకోవాల్సిన పరిస్థితి ఉంది. అలాంటి స్థితిలో ప్రభుత్వ భూములు ఉన్న అమ్ముతున్నారని తెలియడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా క్షేత్రస్థాయిలో పరిస్థితులపై నివేదికలు తెప్పించుకున్నారు. తర్వాతనే అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపారు. 4రోజుల క్రితం పీలేరు మండలం తలుపుల పంచాయతీ పరిధిలోని ఉలవల గంగమ్మ ఆలయ పరిసరాల్లో పెద్దఎత్తున అక్రమంగా కట్టిన ఇళ్లను కూల్చివేశారు. తాజాగా 'వార్త' వెలుగులోకి తెచ్చిన రాజంపేట మండలం వత్తలూరు రోడ్డులో ప్రభుత్వ భూముల్లో అక్రమంగా ఇతరులకు విక్రయించడం వారు ఇళ్ల నిర్మాణం, షాపింగ్ కాంప్లెక్స్‌లు చేపట్టడంతో కూల్చివేతకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో మంగళవారం ఆక్రమణలు తొలగింపు ప్రారంభించగా బుధవారం కూడ కొనసాగాయి. జేసీబీలతో ఆక్రమణల తొలగింపు కష్టంగా మారడంతో హిటాచీ యంత్రాన్ని తీసుకువచ్చి ప్రధాన రహదారిలోని ఆక్రమణలు తొలగించారు. ప్రధాన రహదారి వెనుక వైపు ఆక్రమించి హద్దులు ఏర్పాటు చేసుకున్నవి, పునాదులు నిర్మించుకున్నవి మొత్తం తొలగించారు. కూచివారి పల్లె, మిట్టమీద పల్లె, రాజంపేట గ్రామాల పరిధిలోని క్షేత్రస్థాయి రెవెన్యూ అధికారులు బుధవారం వత్తలూరు రోడ్డుకు చేరుకున్నారు. అప్పటికే ప్రభుత్వ రికార్డులను పరిశీలించిన తర్వాతనే ఆక్రమణలను తొలగించినట్లు తెలుస్తోంది. రెండు రోజులలోనే సుమారు 10కోట్లు విలువ చేసే రెండెకరాలు పైబడి స్థలంలో వెలసిన అక్రమణలను తొలగించినట్ల తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం వత్తలూరు రోడ్డులో సర్వే నెంబర్1584లో సుమారు 4ఎకరాలు పైబడి అక్రమార్కుల నుంచి ప్రభుత్వ భూమికి విముక్తి లభించిందని సమాచారం. నేడు అక్రమణలు తొలగించిన తర్వాత ప్రభుత్వ భూమి మొత్తం ఎంత ఉందో సర్వే చేసి నివేదిక పంపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు క్షేత్రస్థాయిలో అధికారులు, సర్వే చేయనున్నారు. మరో వైపు ప్రభుత్వ భూములు అమ్మి సొమ్ము చేసుకున్న అక్రమార్కులను నమ్మి మోసపోయిన బాధితులు నిలదీస్తున్నారు. ఇప్పటికే సొమ్ములు చేతులు మారడంతో తమకు జరిగిన అన్యాయంపై ఎవరిని కలిసి తమ గోడును చెప్పుకోవాలో అర్థం కావడం లేదని లబోదిబోమంటున్నారు. తమ్మిరెడ్డిపల్లెకు చెందిన ఒకరికి 20లక్షలకు, మరొకరికి 8లక్షలు, మరో నేతకు 20లక్షలు ఇచ్చి స్థలం కొనుగోలు చేసిన వారు నేరుగా సంఘటనా స్థలంలోనే మన్నారు సీఐ ఆలీకి ఎవరు తమకు స్థలం అమ్మింది, ఎంత సొమ్ము ఇచ్చింది చెప్పి గుండెలు బాదు కున్నట్లు ప్రత్యక్ష సాక్షుల ద్వారా తెలిసింది. అయితే అక్రమార్కులు ప్రభు త్వ భూములు అమ్మి నకిలీ పత్రాలతో కొందరు రెవెన్యూ అధికారులకు ముడుపులు ముట్టచెప్పి కొన్ని పత్రాలను కూడ తీసుకొని స్థలం అమ్మి నవారికి ఇచ్చినట్లు తెలుస్తోంది. కొందరు తప్పుడు పత్రాలతో పక్కనే ఉన్న మరొక గ్రామం సర్వే నెంబర్ వేసి రిజిస్ట్రేష న్‌కు కూడ ప్రయ త్నించినట్లు తెలుస్తోం ది. క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులు ఆక్రమణలు తొలగిం చిన తర్వాత జరిగే విచారణలో ఎవరు ఎవరికి అమ్మారు అనే విశయం స్పష్టం కానుంది.



ఆక్రమణలు తొలగిస్తున్న భారీ యంత్రం



## పులివెందుల ఉప ఎన్నిక ఖాయం

**వేంపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**



ప్రస్తుత పరిణామాల దృష్ట్యా పులివెందుల ఉప ఎన్నిక రావడం ఖాయమని తెలుగుదేశంపార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జీ రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) అన్నారు. గురువారం ఆయన వేంపల్లెలో విలేకరులతో మాట్లాడుతూ వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్ వివేకా హత్య కేసు, షర్మిల, కుటుంబ, వివిధ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నట్లు తెలిపారు. తాను, తన స్నేహితుడు ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి ఏ కార్యకర్త ఇబ్బంది పడకుండా చూసుకుంటామన్నారు. ఇద్దరము కలిసి టిడిపి బలోపేతానికి, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గత వైకాపా పాలనలో జగన్ తప్పిదాల వల్ల అనేక సమస్యలు ఉన్నాయని, వీటన్నింటినీ పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేకు సహకరించాలి

**బద్వేల్ అర్బన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

పట్టణంలో దారిద్ర్య రేఖకు దిగువన వున్న టాప్ 20 శాతం కుటుంబాల జీవన శైలిని మెరుగు పరచడం కొరకు రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు బద్వే ల్ పురపాలక సంఘం నందు పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్ నర్ సర్వే జరుగుతుందని ఎందుకు ప్రజలందరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. ఈ సర్వే చేయుట కొరకు సచివాలయం సిబ్బంది మీ ఇంటి వద్దకు రావ డం జరుగుతుందని,అందరూ కూడా ఈసర్వేకు సహకరించ వలెననీ విజ్ఞప్తి చేశారు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని అంచనా వేయడం ప్రభుత్వ ప్రాజెక్టుల ద్వారా అవసరమైన కుటుంబా లకు ప్రైవేట్ రంగ సహాయాన్ని అందించడమే లక్ష్యంగా జరుగుచున్నదన్నారు. ఈ సర్వే డేటా స్కీమ్‌ల అమలుపై ఎటువంటి ప్రభావం చూపదనీ తెలిపారు.




## ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలి



**బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 20 , ప్రభాతవార్త:**
మనిషి ప్రాణం ఎంతో విలువైనదని రోడ్డు ప్రమాదాల వలన ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు రాకూడదని ఇందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవడంవలన ప్రతి ఒక్కరూ కూడా సురక్షితంగా ఉండగలరని అర్బన్ సీఐ రాజగోపాల్, ఎస్ఐలు సత్యనారాయణ, రవికుమార్‌లు అన్నారు. బుధవారం సాయంత్రం అర్బన్ సీఐ రాజగోపాల్ తన సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు ప్రధాన రహదారులలో కలియతిరుగుతూ రోడ్డు ప్రమాదాలపైన, ట్రాఫిక్‌పైన పలువురికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ రాజగోపాల్ మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా వాహనాల రద్దీ పెరగడంతో ట్రాఫిక్ అంతరాయం కొంత మేరకు కలుగుతుందన్నారు. వాహనదారులు తోపుడు బండ్ల వ్యాపారులు ప్రతి ఒక్కరూ కూడా రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ జరిమానా విధిస్తామని తెలిపారు. వాహనదారులు గతంలో పోలీసు వారు వేసిన ఛలానాలు చెల్లించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది నరసింహ, గోపాల క్రిష్ణ, కోటి, స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బంది, హోంగార్డులు ప్రకాష్, గుర్రయ్య పలువురు పాల్గొన్నారు.

## విధ్యార్థులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ



**వేంపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**
వేంపల్లి లోని ఏపి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు. గురువారం జిల్లా అంధ్వత నివారణలో భాగంగా టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ బిటెక్ రవి హజరై తన చేతుల మీదుగా కంటి అద్దాలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరికీ చక్కటి ఆరోగ్యంతో పాటు, ఉచిత కంటి వైద్య చికిత్స, కంటి అద్దాలను కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తుండడం విద్యార్థులకు వరంలాగా మారిందన్నారు. కంటి సమస్యలు ఉన్న వారికి కంటి వెలుగు పథకం కింద వైద్య పరిక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యులు డాక్టర్ గురవయ్య, నిజాముద్దీన్, పాఠశాల ప్రిన్సిపాల్ సుగుణమ్మ, టిడిపి నేతలు రామమునిరెడ్డి, వీరభద్ర, షబ్బీర్, జయరామిరెడ్డి, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, సుధాకర్ రెడ్డి, శేషారెడ్డి, తెలంగాణవలి, బాలకృష్ణారెడ్డి, జబిబుల్లా, వేమాకుమార్, మహమ్మద్, డక్కారమేష్, రెడ్డికిషోర్, ఫయాజ్, శ్రీను, భాస్కర్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుని తొలగింపు అన్యాయం



**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**
రాజంపేట డివిజన్ లోని ఓబులవారిపల్లి మండలం గొబ్బురువారి పల్లి సబ్ స్టేషన్ లో పని చేస్తున్న పసుపులేటి గంగాధర్ సాయి అనే కార్మికున్ని ఉన్నపలంగా విధులకు రావాల్సిన అవసరం లేదని అధికారులు చెప్పడం దారుణమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేల్ రవికుమార్ అన్నారు.12 నెలల నుండి అక్కడ పనిచేస్తుంటే జీతాలు ఇవ్వకుండా ఈరోజు ఉన్న డ్యూటీ కి రావద్దు అని చెప్పి అధికారులు చెప్పడం దుర్మార్గమని, జీతం ఇవ్వకుండా తొలగించడం చాలా అన్యాయమని, ఒక కార్మికు తొలగించాలంటే ఏ కారణం లేకుండా ఏ నోటీసు లేకుండా తొలగించడం సరికాదన్నారు. వెంటనే నిధుల్లో తీసుకోకపోతే కార్మిక పక్షాన సిఐటియు పోరాటం సిద్ధమవుతుందని హెచ్చరించారు. అలాగే పలు సమస్యలు పరిష్కరించాలని గురువారంయు ఈ ఈ యు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీహరి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బాల కృష్ణ, డివిజన్ అధ్యక్షుడు సుధాకర్, డివిజన్ కమిటీ సభ్యులు హరి, నారాయణలు ఏఈ చంద్రశేఖర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈఈ కి పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదని పేర్కొన్నారు. అధికారుల వైఖరి ఇలాగే కొనసాగితే ఈ ఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని వారు స్పష్టం చేశారు.

## సదుపాయాలు కల్పించుట ముఖ్య ఉద్దేశం

**మైదుకూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి 4 సర్వేను(పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) మైదుకూరు మండలంలోని ప్రజలందరూ చేయించుకోవాల్సిందిగా కోరడమైనది. నిరుపేదలైన ప్రజలకు,సంఘంలో ఆర్థికంగా బలోపేతమైన వ్యక్తుల నుంచి ఆర్థిక మరియు మౌలిక సదుపాయములు కల్పించుట దీని యొక్క ముఖ్యమైన ఉద్దేశ్యం.ప్రస్తుతము ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అన్ని యధాతధంగా ఉంటాయి.కావున ఎటువంటి అపోహలు పెట్టుకోకుండా సచివాలయ సిబ్బంది మీ ఇండ్ల వద్దకు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ మీయొక్క సమాచారాన్ని ఇవ్వవలసిందిగా గౌరవ వైస్సార్ జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో తెలిపారు. కావున మైదుకూరు మండలంలోని ప్రజలందరూ ఈ సర్వేలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా మైదుకూరు ఎంపీడీవో కె.వి శ్రీధర్ నాయుడు విజ్ఞప్తి చేయడమైనది.

## ఎస్సార్ఐటీలో ల్యాబ్ మాన్యువల్స్ ఆవిష్కరణ

**ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**
మండలంలోని లింగాపురంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం సివిల్ హెచ్. ఓ.డి సురేష్ బాబు, ఈఈఈ హెచ్. ఓ.డి డా. ఏ.వేంకటేశ్వర రెడ్డి, మెకానికల్ హెచ్. ఓ.డి డా.బి.నారాయణ రెడ్డి, ఈసిఈ హెచ్. ఓ.డి డా.డి.శివ, సి.ఎస్.ఈ హెచ్. ఓ.డి డా.వై. సుబ్బారెడ్డి, హెచ్ ఎస్ హెచ్. ఓ.డి రాజశేఖర్ రెడ్డి లు ఐ.ఎస్.బి.ఎన్ నెంబర్ తో ల్యాబ్ మాన్యువల్స్ పబ్లిష్ చేయడము జరిగింది అని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. వీటిని కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ లు మాట్లాడుతూ వీటి వలన విద్యార్థులకు పబ్లికేషన్ చేయడం, అడిషనల్ ఎక్సపెరిమెంట్స్ కు కావలసిన సమాచారంతో పాటు రీసెర్చ్ మరియు స్టూడెంట్ ప్రాజెక్ట్స్ మున్నగు విషయాల పట్ల అవగాహన పై భవిష్యత్తులో చాలా దోహదపడుతుందని వివరించారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ చైర్మన్ వీరకుమార్ రెడ్డి విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్. ఓ.డి., విద్యార్థులు పాల్గొన్నారు.



## పిచ్చి కుక్క స్వైర విహారం

### ఇద్దరు చిన్నారులపై దాడి

**పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**
పిచ్చి కుక్క దాడిలో 2 చిన్నారులకు గాయాలైన ఘటన కలసపాడు మండలం ఎగువ రామాపురం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఓ పిచ్చి కుక్క విధులు వెంట తిరుగుతు నడచుకుంటూ వెళ్తున్న చిన్న పిల్లల పై వెంట పడి దాడి చేసింది . ఈ దాడిలో రామాపురం లో నివాసం ఉంటున్న మహా బూబ్ భాష కుమార్తె , మనహ అఙీనా ఒక సంవత్సరం 5 నెలల పాపకు , అలాగే వనిపెంట గ్రామానికి చెందిన ఆయన్ 3 సంవత్సరాల అబ్బాయి తన అవ్వగారి గ్రామమైన ఎగువ రామాపురం కి గురువారం రావడం జరిగింది. వచ్చిన రోజే ఈ సంఘటన జరగడం త్రీవ ఆందోళన చెందుతున్నారు. వీరికి కలస పాడు ఆరోగ్య కేంద్రంకు తీసుకొని వెళ్ళగా సకాలములో వైద్యులు స్పందించడం జరిగింది. స్థానికులు కర్రలతో పిచ్చి కుక్కను కొట్టి హతమార్చారు. ఈ కుక్క మరో రెండు కుక్కలను కరిచిందని స్థానికులు తెలిపారు. ఆ రెండు కుక్కలతో కూడా ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ మధ్య కాలంలో ఎగువ రామాపురం గ్రామానికి చెందిన 30 సంవత్సరాల యువకునికి కుక్క కరిస్తే సుమారు 10కుట్ల వరకు పడినవి అంటే అర్థం చేసుకోవచ్చు . పలుమార్లు స్థానికులు సంబంధిత అధికారులకు తెలియచేసిన అధికారులు స్పందించడం లేదునని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించలని కుక్క కాటు భాదితులు , గ్రామస్తులు, కోరుతున్నారు.

## కెనర బ్యాంక్ ఆద్వర్యంలో ర్యాలి



**సుండుపల్లి, పిబ్రవరి 20, ప్రభాతవార్త :**
మండల కేంద్రం నందు ఉన్నటువంటి కెనరా బ్యాంకు వారి ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా బ్యాంకు సిబ్బంది ప్రతి దుకాణం మరియు ఇంటి వద్దకు వెళ్లి ఖాతాదారులకు బ్యాంకు యొక్క సదుపాయాలు ఆస్పైర్ అకౌంటు మరియు అన్ని లోన్ల యొక్క వివరములను తెలియపరచడం జరిగింది ముఖ్యంగా మహిళల కొరకు కెనరా ఏంజెల్ సేవింగ్స్ ఖాతాను ప్రవేశపెట్టడం జరిగిందని అన్ని దుకాణదారులకు లోన్లు, డిపాజిట్లపై ఆకర్షణీయమైన వడ్డీరేట్లు కల్పించడం జరిగిందని బ్రాంచ్ మేనేజర్ మస్తాన్ వలీద్ తెలియజేసారు ఈ కార్యక్రమంలో కడప రీజినల్ ఆఫీసర్ సుదీత్, తిరుపతి సర్కిల్ ఆఫీసర్, అసిస్టెంట్ మేనేజర్ మహమ్మద్ రఫీ, క్లర్క్ రామకృష్ణ, మల్లికార్జున, అమల, అంజలి,ఏ ఇ ఒ సిమి పాల్గొన్నారు.

## పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్‌షిప్ సర్వే



**కలికిరి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో ఎంపీడీవో భానుమూర్తిరావు ఈవోఆర్డీ మహ్మద్ రియాజుద్దీన్ పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది గ్రామాలలో పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్‌షిప్ సర్వేని ముమ్మరంగా చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజల స్తితిగతులను సర్వే చేస్తూ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. భవిష్యత్తులో పేదరికంలో ఉన్న ప్రజల స్థితిని మెరుగుపరిచేందుకు ఏం చేయాలన్న అంశంపై ప్రభుత్వం ముదస్తుగా ఈ సర్వే చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. గురువారం సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. రాత్రి వేళల్లో సైతం మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ పాత హరిజనవాడలో సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ మహేష్ ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించి ప్రజల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగింది.

## 5 అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**సిద్దవటం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
సిద్దవటం మండలంలోని పెన్నా పరివాహక ప్రాంతాల నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు దేగనవారిపల్లె గ్రామానికి చెందిన రైతు 100 డయల్ ఫోన్ కాల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో గురువారం ఉదయం ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ రామచంద్ర గురువారం మాట్లాడుతూ దేగనవారిపల్లె గ్రామం నుంచి ఒక రైతు 100 కు డయల్ చేసి అక్రమ ఇసుక రవాణాపై ఫిర్యాదు చేయడంతో ఒంటిమిట్ట సీఐ టి.బాబు ఆదేశాలతో దేగనవారిపల్లె గ్రామ సమీపాన ఉన్న పెన్నా నది వద్ద 3 ఇసుక ట్రాక్టర్లను బండి కనుమ వద్ద 2 ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శివప్రసాద్‌రెడ్డి, స్థానిక పోలీసులు శివప్రసాద్, రామ్‌కుమార్ పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో శివ జయంతి వేడుకలు



**సిద్దవటం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిద్దవటంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్య కేంద్రంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ముందస్తుగా వేడుకలు జరుపుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రతినిధి బి.ఓబులయ్య గురువారం మాట్లాడుతూ మహాశివరాత్రి వేడుకల్లో గ్రామంలో బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయ కేంద్రంలో జరపడం శుభ పరిణామమని భగవంతుడు అన్ని సామాజిక వర్గాలకు అన్ని రూపాలలో దర్శనం ఒక్కడే అని మహాశివరాత్రి సందర్భంగా మనం చేసిన పాపాలు నశించిపోవాలంటే శివపార్వతుల దర్శన భాగ్యం తీసుకోవాలని శ్రీశైలానికి దక్షిణ ముఖ ద్వారంగా ఉన్న సిద్దవటం ఎంతో ప్రసిద్ధిగాంచిన గ్రామమని మండలంలో ఎన్నో పుణ్యక్షేత్రాలు పెన్నానది తీర ప్రాంతాలలో జ్యోతి లింగేశ్వర సిద్దవటేశ్వర, బాల బ్రహ్మేశ్వర ఆలయాలు ఎంతో ప్రసిద్ధిగాంచి శివాలయాల్లో మహాశివరాత్రికి ప్రతి ఒక్కరూ పాల్గొని శివపార్వతుల ఆశీస్సులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరి విశ్వవిద్యాలయ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన ఫీల్డ్ అసిస్టెంట్ ఎంపిక..

**సుండుపల్లి, పిబ్రవరి 20, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని సచివాలయం 2 పరిధిలో ఫీల్డ్ అసిస్టెంట్ ఖాళీ అవడంతో సోమలరాజుగారి పల్లికు చెందిన భరత్ కుమార్ రాజుకు నియామక పత్రాన్ని మండల అభివృద్ధి అధికారి సుధాకర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో అవకతవకలు లేకుండా ప్రజలకు పని దినాలను కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నాయని ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కల్లేరెడ్డప్ప మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మాలేపాటి శివరాం నాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షుడు సురేష్ నాయుడు, దిలీప్ రాజు,మస్తాన్, టిడిపి మండల ఛాంపియన్ ఎల్ వి రమణ, టిడిపి మండల బీసీ సెల్ అధ్యక్షుడు బెల్లాల రమణ, గ్రామ అధ్యక్షుడు సుబ్బారాము తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని



**పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**
పోరుమామిళ్ల మండల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు జె. భాస్కర్ వైయస్సార్ కడప జిల్లా కు గురువారం వచ్చిన సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కార్యాలయం నందు రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ పేడపూడి విజయ్ కుమార్‌ని, రాష్ట్ర డైరెక్టర్ కమలమ్మని శాలువాతో ఘనంగా సత్కరించారు. మాలల అభివృద్ధి కొరకు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు నిజమైన పేదవారికి అవకాశం కల్పించాలని కోరారు. అందుకు వారు సానుకూలంగా స్పందించి ప్రతి పేదవాడికి ఎస్సీ కార్పొరేషన్ రుణాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఎస్సీ కార్పొరేషన్ రుణాల సంఖ్యను మండలాల వారిగా కనీసం మండలానికి 100 రుణాలు మంజూరు చేయించాలని కోరారు. వారుసానుకూలంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు జేస్తాది భాస్కర్, పోరుమామిళ్ల మండలి జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాయలసీమ అధ్యక్షులు జేవి రమణ, హ్యూమన్ రైట్స్ సభ్యులు జి శ్రీనివాసులు, మానవ హక్కుల సంఘం అధ్యక్షులు రాజ నాగ, దాసరి వినయ్, కుమారమరి, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థుల చైతన్యపూరిత ప్రదర్శన



**వేంపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**
శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి పర్యవేక్షణలో ఈ నెల 09వ తేది నుండి ఈ నెల 19వ తేది వరకు జరిగిన సమతా కుంభ్2025ఖి మహోత్సవం సంస్కృత కళారంగంలో ఒక అద్భుత స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలిచింది. ఈ ఉత్సవాన్ని సేవ్ కూచిపూడి ఆర్టిస్ట్స్ మరియు జీయర్ ఛానల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మహోత్సవంలో 3000 మంది విద్యార్థినుల మహాబృంద నాట్యం ప్రదర్శన గణనీయమైన విజయం సాధించి. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో చోటు దక్కించుకుందని, సాంస్కృతిక రంగంలో కొత్త మైలురాయిని చేరుకోవడమే కాకుండా, విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత, కృషి మరియు సమూహ భావనకు ఒక ప్రశంసార్హమైన గుర్తింపుగా నిలిచింది. ఇందులో వేంపల్లి శ్రీ చైతన్య హైస్కూల్ నుండి 30 మంది ప్రతిభావంతుల విద్యార్థులు ఈ నాట్యంలో పాల్గొని తమ నృత్య నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పాఠశాల కరెస్పాండంట్ శ్రీ బి. చక్రపాణి రెడ్డి ఈ విజయవంతమైన కార్యక్రమాన్ని అత్యంత అభినందనీయంగా వ్యాఖ్యానిస్తూ, ఈ మహాబృంద నాట్యం మన యువతలో సాంస్కృతిక జ్ఞానాన్ని, సమగ్రతను, సామరస్యతను ప్రతిబింబించే గొప్ప ఉదాహరణ అంటూ పలికారు. అలాగే సమతా కుంభ్2025 మహోత్సవం సాంస్కృతిక కార్యక్రమంలో మన స్కూల్ విద్యార్థులు పాల్గొన్నందుకు సంతోషంగా ఉంది అని వక్తం చేశారు.

## దొంగతనాల పట్ల అప్రమత్తంగా వుండాలి



**సిద్దవటం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
మండలంలో జరుగుతున్న వరుస దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఉమ్మడి కడపజిల్లా జనసేన పార్టీ నాయకులు అతికారి క్రిష్ణ సూచించారు. బుధవారం మాధవరం1 గ్రామంలోని తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకుడు వీరభద్రయ్య ఇంట్లో పట్ట పగలు చోరీ దాదాపు రెండు లక్షల రూపాయలు నగదు 35 తులాల బంగారం దొంగతనం జరగడం పట్ల అతికారి కృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు గురువారం వీరభద్రుడు ఇంటికి వెళ్ళి దొంగతనం జరిగిన తీరును అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పి పోలీసు వారితో ఫోన్లో మాట్లాడి కేసును వేగవంతం చేసి దొంగలను పట్టుకోవాలని కోరారు. వరుస దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాలల్లో అనుమానం వున్న వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య సీనియర్ నాయకుడు పుత్త రామచంద్రయ్య శ్రీకాంత్ చలపాటి చంద్ర సుధా మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఉనికి కోసం వివేకా హత్య గురించి ఆరోపణలు

**పులివెందుల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కుంటుపడటంతో ప్రజాధరణ కోల్పోయిన బీటెక్ రవి కేవలం తన మనుగడ కోసమే వివేకా హత్య కేసును వాడుకుని తప్పుడు మాటలు మాట్లాడుతూ పబ్బం గడుపుకోవాలి అని చూస్తున్నాడు అని వైకాపా నాయకులు శ్రీకాంత్ రెడ్డి, నాగేళ్ళ సాంబ శివా రెడ్డి , మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ఒతూరు రసూల్ తదితర నాయకులు అన్నారు. పులివెందుల పట్టణంలోని జగన్ క్యాంపు కార్యాలయం నందు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పులి వెందులలో జగన్మోహన్ రెడ్డి కాని, అవినాష్ రెడ్డి మీద గెలిచే దమ్ము మీకు ఉందా అని, అభివృద్ధి అంటే ఏమిటో నీకు తెలుసా అని, పేకాట ఆడడం తప్ప నీకు ఏమి తెలుసు అని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అరాచకత్వం, దోపిడి జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలు పెరిగాయి తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. పులివెందుల అభివృద్ధికి ఏమాత్రం నిధులు తీసుకురాలేకపోయిన బీటెక్ రవి నేడు పులివెందుల అభివృద్ధి గురించి మాట్లాడే అర్హతలేదన్నారు. ఎక్కడ చూసినా ప్రెస్ మీట్‌లలో పులివెందుల ఉపఎన్నిక వస్తుందని బీటెక్ రవి చెప్పడం విడ్డూరంగా ఉందని, ప్రస్తుతం పులివెందుల నియోజవర్గంలో ఖాళీగా ఉన్న జడ్పీటీసీ, పులివెందులలోని 23 వ వార్డు కౌన్సిలర్ లకు ఎన్నికలు నిర్వహించి గెలిచి చూపించాలని పులివెందులలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మీద, అవినాష్ రెడ్డి మీద తెదేపా గెలిస్తే తదుపరి వచ్చే ఎన్నికల్లో తెదేపాకు వ్యతిరేకంగా పోటీ చేయమని, రాజకీయ సన్యాసం తీసుకుంటామన్నారు. పులివెందుల లో చివరగా ఆగిన అభివృద్ధిని కొనసాగించే ఆలోచన మీకు లేదని, కానీ ప్రతిసారి పులివెందుల ఉపఎన్నిక గురించి మాట్లాడటం మీ సంకుచితత్వానికి, దురాశకు నిదర్శనం అన్నారు. పులివెందుల ప్రజలే కాదు చుట్టుపక్కల జిల్లాల ప్రజలు కూడా పులివెందులను చూసి గొప్పగా చెప్పుకునేలా వైఎస్ కుటుంబం అభివృద్ధి చేస్తే నీవు నీ స్వార్థ రాజకీయాల కోసం పులివెందుల ప్రతిష్ట ను దిగచార్చేలా, నీచంగా వ్యవహరిస్తున్నావు అని బీటెక్ రవి పై మండిపడ్డారు. ముఖ్యమంత్రిని కలవడానికి నీకే ఎవరో ఒక్కరి సహాయం కావాలి అని, అలాంటిది నువ్వు గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదం అన్నారు. ఎవ్వరైనా నా సొంత నియోజక వర్గం అని గొప్పలు చెప్పుకుంటారు కానీ నీ పదవి కాంక్షతో తప్పుడు మాటలు మాట్లాడుతూ పులివెందుల ప్రతిష్ట ను దెబ్బతీస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, జడ్పిటిసి కోగటం బయపురెడ్డి, తొండూరు వైకాపా నాయకులు రవీంద్రారెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, అంబకపల్లె బాబు రెడ్డి, జెసిఎస్ ఇంచార్జ్ పార్నపల్లె కిషోర్ ,దశరథ రామిరెడ్డి, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.



## ఇంటింట న్యాయ ప్రచారం

### – 8035 గృహాలు విజిట్ – 84 మంది ఎదుగుదల లోపాలున్న పిల్లల గుర్తింపు

**కడప లీగల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు గౌరవ ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా శ్రీమతి జి.శ్రీదేవి, ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ గురువారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇంటింటా ప్రచారం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి న్యాయ ప్రచారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. పుట్టినప్పటి నుంచి 18 సంవత్సరాల లోపు గల పిల్లలకు పుట్టుకతో వచ్చే ఎదుగుదల లోపాలకు సంబంధించిన సమస్యల గుర్తింపు మరియు నివారణ కోసం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 46 టీంలు ఒక ప్యానల్ న్యాయవాది, ఒక పారా లీగల్ వాలంటరీ, ఒక ఏఎన్ఎం, ఒక ఆశా వర్కర్, అంగన్‌వాడీ వర్కర్, వైద్యాధికారి, భవిత సెంటర్ నిర్వాహకులు మొదలైన వారు పాల్గొంటారు. ఈ టీం ఇంటింటా న్యాయాన్ని ప్రచారం నిర్వహించి అర్హులను గుర్తించడం జరుగుతుంది. జిల్లా సత్వర చికిత్స కేంద్రాల జిల్లా ప్రోగ్రాం అధికారి కడప మరియు ప్రొద్దుటూరు సెల్ నెంబర్ 9014265600, డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ 8121952684 నంబర్లను సంప్రదించవచ్చున్నారు. ఏమైనా సమస్యలుంటే కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటరీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, వైద్యాధికారులు, భవితా సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ట్రైనింగ్ కార్యకర్తలకు శిక్షణ



ట్రైనింగ్ కార్యకర్తలతో మాట్లాడుతున్న దృశ్యం

**మదనపల్లె, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**
మదనపల్లె మండల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మదనపల్లె మండలంలో జ్ఞాన జ్యోతి ట్రైనింగ్ అంగన్‌వాడీ కార్యకర్తలకు 120దినాలు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ సెటర్లను ప్రతిష్టాత్మకంగా క్రమశిక్షణతో పిల్లలను తీర్చి దిద్దమే ట్రైనింగ్‌లో ముఖ్యఉద్దేశమన్నారు. స్థానిక జడ్పిహైస్కూల్ లో రెండురోజులుగా మొదటి విడత, 22, 24,25న జరగన్నుట్లు తెలిపారు. శిక్షణా అనంతరం ట్రైనర్స్‌కు సర్టిఫికెట్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. సిడిపిఓ సుజాత మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు వారి పరిధిలో ఉన్న పిల్లలకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమం ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలనో సాయి, రవీంద్రరెడ్డి, చంద్రకాత్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ళు ఏడుగురు అరెస్టు

**రామసముద్రం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**



అరెస్టు చేసిన దృశ్యం

మండలంలోని పేకట స్థావరాలపై పోలీసులు గురువారం మెరుగుదాడులు నిర్వహించారు. ఇందులోభాగంగా మానేవారిపల్లె పంచాయతీ నాగనపల్లె గ్రామ శివార్లలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకొన్న ఎస్ఐ రవి కుమార్ తమ సిబ్బందితో దాడులు నిర్వహించారు. దాడుల్లో ఏడుగురిని అదుపులోకి తీసుకొని రూ.4010లు స్వాధీనంచేసుకొన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## తహశీల్దార్‌గా అమర్‌నాథ్



**నిమ్మనపల్లె, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**
నిమ్మనపల్లె నూతన తహశీల్దార్‌గా అమర్‌నాథ్ బాధ్యతలుచేపట్టారు. గతంలో ఇక్కడ తహశీల్దార్ పనిచేసిన దనంజనేయులు మదనపల్లెకు బదిలీకాగా ఆయన స్థానంలో నందలూరులో తహశీల్దార్‌గా పనిచేస్తున్న అమర్‌నాథ్ నిమ్మనపల్లెకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని అదే విధంగా సిబ్బంది రీసర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా సర్వే చేయాలని ఆయన తెలిపారు.

## లయన్స్‌క్లబ్‌చే వైద్యశిబిరం



వైద్యశిబిరంలో పాల్గొన్న డాక్టర్లు

**మదనపల్లె, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**
పట్టణంలోని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నొప్పి నివారణ వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరానికి బెంగుళూరుకు చెందిన ఆల్గోస్‌మల్టీస్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన డాక్టర్ ఖాజా జావిద్‌ఖాన్ వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ నొప్పిఉన్న రోగులకు శస్త్ర చికిత్స లేకుండా వైద్యం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ నివేధిత, లయన్స్ ఆసుపత్రి ఛైర్మెన్‌న డాక్టర్ భాస్కర్‌నాయుడు, ఏడిసి ఎస్ గౌతంరెడ్డి, ఆడిటర్ ఎన్ఎస్‌ప్రసాద్, లయన్స్ భాస్కరాచారి, లయన్ మహేష్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

**నిమ్మనపల్లె, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**
నిమ్మనపల్లె మండలం రెడ్డివారిపల్లె పంచాయితీ పిట్టావారిపల్లె సమీపంలో చెట్లవద్ద నాటుసారా విక్రయిస్తున్న మహమ్మద్ గురువారం అదుపులోకి తీసుకొని కేసు నమోదుచేసి కోర్టుకు హాజరుపరిచినట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. పదిలీటర్లు నాటుసారా స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు.

## అలరించిన భాగవతారిని జ్యోత్స్న హరికథ

**కలికిరి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ మేడికుర్తి క్రాస్‌లో వెంకటేశ్వర నాటక కళామండలి అధ్యక్షులు పి.వీరభద్ర ఆధ్వర్యంలో మహాభారత యత్నం జరుగుతున్నది. పగటిపూట చిత్తూరుకు చెందిన టీటీడీ ఆర్టిస్ట్ రేడియో, టీవీ ఆర్టిస్ట్ అయిన భాగవతారిని జ్యోత్స్న ఆధ్వర్యంలో పగటి హరికథలు దిగ్విజయంగా జరుగుతున్నాయి. గురువారం భాగవతారిని ఆలపించిన రాయబారం హరికథ అందరిని అలరింపజేసింది. ఈ హరికథకు మండలంలోని మర్రికుంటపల్లె, పత్తేగడ, మునోళ్లపల్లె, మేడికుర్తి పంచాయతీల నుంచే కాకుండా జిల్లాలోని మండలాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. దీంతో రాయబార హరికథ విజయవంతమైంది. ఈ మహాభారత యజ్ఞం ఈనెల 9న ప్రారంభమై ఈనెల 23 ఆదివారం పూర్తవుతుంది. గురువారం శ్రీమతి జ్యోత్స్న ఆలపించిన హరికథకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో తపలిస్ట్ జ్ఞానేంద్ర రెడ్డి, హార్మోనియం బాబు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న అధికారులపై నిందలు తగవు



సమావేశంలో మాట్లాడుతున్న కోటపల్లి బాబురెడ్డి



బిజెపి నాయకులు పురుషోత్తం




సిపిఐ నాయకులు టీఎల్ వెంకటేష్

పీలేరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

మేజర్ పంచాయతీలో అడ్డదారిలో సర్పంచులుగా ఎన్నుకోబడిన హబీబ్ భాషా, జీనత్ షఫీ అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చారు అని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి కోటపల్లి బాబురెడ్డి ధ్వజమెత్తారు. గురువారం విలేకరుల సమావేశం మాట్లాడుతూ సర్పంచిలుగా ఎన్నికైనప్పటి నుంచి ప్రజల సొమ్మును దోచుకోవడం ఎలా అన్నట్లు పాలన సాగించి కోట్ల రూపాయల దుర్వినియోగానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారన్నారు. పంచాయతీకి చేయని పనులకు బిల్లులు చెల్లించుకుంటూ అప్పులు చూ పించగా రూ కోట్లు అవినీతికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారని తద్వారా చెక్ పవర్ రద్ద యిందని వారు గుర్తు చేశారు. ఇన్ని ఆరోపణలున్న సర్పంచ్ హబీబ్ బాషా పీలేరు ఈవోగా వచ్చిన గురు మోహన్‌పై తమ మాట వినడం లేదంటూపై అధికారులకు ఫిర్యాదు చేయడం తప్పుడు ఆరోపణలు చేయడం, ఆయన మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రవర్తిస్తున్నారని ఇది ఏ మాత్రం మంచిది కాదన్నారు.

పీలేరు గ్రామపంచాయతీ ప్రజల సొమ్ము దుర్వినియోగం చేసి చెక్ పవర్ కోల్పోయిన సర్పంచ్ హబీబ్ భాష మళ్లీ చేయదలుచుకున్న అవినీతిలో ఈఓ పాలుపంచుకోవడం లేదని, సంబంధంలేని బిల్లులు గతంలోనే డ్రా చేసిన బిల్లులు మళ్లీ పెట్టాలని డిమాండ్ చేస్తూ, తన రెండు కార్లకు వారానికి రెండుసార్లు డీజిల్ పట్టాలని, సర్పంచ్ హబీబ్ తెచ్చే ప్లాన్లకు చలానాలు లేకుండా ప్రొసీడింగ్స్ ఇవ్వాలని, తన సెల్ఫ్ అజెండాకు లబ్ధి చేకూరిస్తే ఈఓ. పై ఆరోపణలు చేయనని లేకుంటే తప్పవని వేధిస్తున్నాడు. ఈఓ. వాటిని చెయ్యను అని తెగేసి చెప్పటంతో వేధించడం మొదలుపెట్టాడు. ఈ.ఓపై తప్పుడు ఆరోపణలు చేస్తే నీ ఇంటి ముందు ధర్నా నిర్వహించవలసిన అవసరం ఉంటుంది. ఇకనైనా గౌరవంగా జాగ్రత్తగా ఉండాలని బిజెపి నాయకుడు నిమ్మనపల్లి పురుషోత్తం హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

పీలేరు సర్పంచ్ దోచుకున్న లక్షలు రికవరీ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, టిఎల్ వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సర్పంచ్ హోదాలో ఉన్న వ్యక్తి అధికారాన్ని అడ్డం పెట్టుకొని విచ్చలవిడిగా ప్రభుత్వ సొమ్మును అధికారికంగా దోచుకున్నాడని ప్రభుత్వ అధికారులే లెక్కలు తేల్చి అధికారులను సస్పెండ్ చేశారు. ప్రజల సొమ్మును దోచుకున్న సర్పంచ్ పైన ఎందుకు చర్యలు తీసుకోలేదని వారు ప్రశ్నించారు. పేద ప్రజలు సొమ్ములు కాజేసిన సర్పంచ్ పైన చర్యలు తీసుకుని కాజేసిన సొమ్మును పంచాయితీ ఖాతాలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో నిరాహార దీక్షలు చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజవర్గ సహాయ కార్యదర్శి నరసింహులు ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, ఆయమ్ములు, యశోద, రైతు సంఘం నాయకుడు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ




ముద్దనూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో జాతీయ అంతత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా గురువారం దృష్టిలోపం ఉన్న విద్యార్థినులకు ఉచితంగా కొండాపురం ప్రాథమిక హెల్త్ సెంటర్ కంటి వైద్యురాలు లక్ష్మీ ఆధ్వర్యంలో కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు తెలిపారు. కంటి వైద్యురాల సమక్షంలో గత మూడు నెలల క్రిందట విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 16 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించి వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వృద్ధుడు ఆత్మహత్య

మదనపల్లి క్రైమ్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.

అనారోగ్యం తాళలేక ఓ వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం మదనపల్లిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. మదనపల్లి పట్టణ శివారులోని బసినికొండకు చెందిన రామిరెడ్డి కుమారుడు పద్మనాభరెడ్డి (57) జీవనం సాగించేవాడు. ఇతనికి భార్య శ్రావణి, కుమార్తె భవ్యశ్రీ, కుమారుడు జస్వంత్ రెడ్డిలు ఉన్నారు. కుమారుడు, అమెరికాలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. పద్మనాభ రెడ్డి గత మూడు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. వ్యాధి నయం కాలేదన్న మనోవేదనతో పుంగనూరు రోడ్లో ఓ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అనారోగ్యంతోనే తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నానని, తన మరణానికి ఎవరూ కారణం కాదంటూ సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు తాలూకా పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సి ఐ ఆదేశాల మేరకు ఎస్ ఐ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తయారు చేస్తున్నట్లు సీఐ తెలిపారు

## పేకాట రాయుళ్లు అరెస్టు

కలకడ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

జూదం ఆడుతున్న పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్సై రామాంజనేయులు తెలిపారు. స్థానిక ఎస్సై ఇచ్చిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కదిరాయ చెరువు పంచాయతీ వడ్డేపల్లి సమీపంలో ఉన్న ముళ్లపదలలో పేకాట ఆడుతున్నట్లు ముందస్తు సమాచారం మేరకు సిబ్బందితో దాడులు నిర్వహించడం తెలిపారు. ఈ దాడులలో పేకాటాడుతున్న వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 3,270 రూపాయలు నగదును స్వాధీనం చేసుకుని కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడులలో సిబ్బంది లక్ష్మినారాయణ, కరుణాకర, రమేష్, నాగిరెడ్డి, డ్రైవర్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉత్సవ కమిటీ చైర్మన్‌గా మురళి

పీలేరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:



ఎమ్మెల్యేని సన్మానిస్తున్న దృశ్యం

అన్నమయ్య జిల్లా పీలేరు మండలం తలుపుల గ్రామంలో ఈనెల 27న జరగనున్న శ్రీ మద్గుండాల మల్లేశ్వర స్వామి ఆలయ ఉత్సవానికి గ్రామ ప్రజలు, టిడిపి శ్రేణులతో పోస్టర్లు పాంప్లెట్లు విడుదల చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి. 27 వ తేదీ జరగనున్న ఉత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆహ్వానం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డిని గ్రామస్తులు ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసి శాలువాలతో సత్కరించి పూల బొకేలు అందజేశారు.

## పిచికారిపై జాగ్రత్తలు అవసరం

మైదుకూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

మండలంలోని గంగాయ పల్లె గ్రామం నందు జరిగిన ఇన్సెక్టిసైడ్ (ఇండియా)లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు (ప్రొడక్ట్స్ స్టేవార్డ్స్ సిప్ డే)నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పురుగుమందులు వాడు సమయంలో మరియు వేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు తెలియజేయడం జరిగినది. రక్షణ కల్పించే వస్త్రాలను ధరించడం గాలి వీచే దశలోనే పిచికారి చేయాలి పిచికారి చేసేటప్పుడు తినకండి త్రాగకండి ప్రమాదవశాత్తు విష ప్రభావం కలిగితే ప్రాథమిక చికిత్స చేసే డాక్టర్ను సంప్రదించాలని సూచించారు. ఇన్సెక్టిసైడ్ (ఇండియా)లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు రైతులకు అవగాహన సదస్సు ద్వారా పెద్దఎత్తున బుధవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు సోదరులు, కంపెనీ ప్రతినిధులు, ఏరియా మేనేజర్ ఆర్ సురేష్ బాబు, మైదుకూరు సేల్స్ ఆఫీసర్ డి నరసయ్య, కడప డిస్ట్రిక్ట్ స్టాఫ్ ప్రతినిధులు, గ్రామ ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## రుణాలకు ముగిసిన ఇంటర్వ్యూలు

రామసముద్రం, ఫిబ్రవరి20 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా మండల పరిషత్ కార్యాలయంలో బిసి కార్పొరేషన్ రుణాలకు సంబంధించిన బుధవారం పత్రాల పరిశీలన, ఇంటర్వ్యూలు ముగిసినట్లు ఎంపీడీవో భానుప్రసాద్ తెలిపారు. మండల పరిధిలో మొత్తం 51 యూనిట్లు గాను 298 మంది దరకాస్తులు చేసుకోగా వాటిలో చెంబకూరు గ్రామీణ బ్యాంకుకు 24 యూనిట్లకు 109 మంది,రామసముద్రం గ్రామీణ బ్యాంకుకు 24 యూనిట్లకు 150 మంది, పుంగనూరుకు సప్తగిరి,ఎస్ బి ఐ బ్యాంకులకు 21 యూనిట్లకు గాను 83 మంది దరకాస్తులు వచ్చినట్లు ఎంపిడిఓ పేర్కొన్నారు. వీరిలో బ్యాంకుల విధి విధానాలు బట్టి లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని, ఇందులో ఎవరి ప్రమేయం ఉండదని ఆయన స్పష్టం చేసారు. ఈ ఇంటర్వ్యూలలో రామసముద్రం సప్తగిరి గ్రామీణ బ్యాంక్, చెంబకూరు సప్తగిరి గ్రామీణ బ్యాంకు, పుంగనూరు స్టేట్ బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

## పీ4 సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించండి

ముద్దనూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ 4 సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల అభివృద్ధి అధికారి ముకుందారెడ్డి ఓ ప్రకటనలో గురువారం పేర్కొన్నారు. నిరుపేదలైన ప్రజలకు, సంఘంలో ఆర్థికంగా బలోపేతమైన వ్యక్తుల నుంచి ఆర్థిక మరియు మౌలిక సదుపాయములు కల్పించడమే పీ ఫోర్ సర్వే ముఖ్య ఉద్దేశం అన్నార. ప్రస్తుతము ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అన్ని యధాతధంగా ఉంటాయి. కావున ఎటువంటి అపోహలు పెట్టుకోకుండా సచివాలయ సిబ్బంది మీ ఇండ్ల వద్దకు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ మీయొక్క సమాచారాన్ని ఇవ్వవలసిందిగా వైస్సార్ జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో వివరించారని పేర్కొన్నారు.

### ఎస్సీ కార్పొరేషన్ నిధులు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలి

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:



కడప జిల్లాలోని లబ్ధిదారులకు ఎస్సీ కార్పొరేషన్ నిధులు సక్రమంగా అందేలా చూడాలని ఎస్సీ మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్‌ను మాల మహానాడు కడప జిల్లా అధ్యక్షుడు జేష్ఠది భాస్కర్ కోరారు. కడపజిల్లా ఎస్సీ కార్పొరేషన్ నందు ఎస్సీ మాల కార్పొరేషన్ చైర్మన్ పెద్దపూడి విజయ్ కుమార్ పాల్గొన్న సందర్భంగా ఆయనకు పలు సమస్యలను వివరించారు. కడప జిల్లాకు జనసంఖ్యను బట్టి అధిక సంఖ్యలో యూనిట్ లను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు, పోరుమామిళ్ల జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, జేవి రమణ,మాల సామాజికవర్గం పాల్గొని ఘనంగా సత్కరించారు.

### P-4 సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రొద్దుటూరు రూరల్ : ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన P4( పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్ ) సర్వేను ప్రొద్దుటూరు మండలంలోని ప్రజలందరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. నిరుపేదలైన ప్రజలకు సంఘంలో ఆర్థికంగా బలోపేతమైన వ్యక్తుల నుండి ఆర్థిక మరియు మౌలిక సదుపాయాలు కల్పించుటయే ఈ సర్వే ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలు యధావిధిగా అమలులో ఉంటాయని ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ఆయన చెప్పారు. సచివాలయం సిబ్బంది మీ ఇండ్ల వద్దకు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ మీయొక్క సమాచారాన్ని సచివాల సిబ్బందికి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు ఇచ్చారని ఆయన చెప్పారు. కావున మండలంలోని ప్రజలందరూ ఎలాంటి అపోహలకు తావివ్వకుండా మీ ఇళ్ల వద్దకు వచ్చే సచివాలయ సిబ్బంది ఈ సర్వేను పూర్తి చేసేందుకు సహకరించి సర్వేను జయప్రదం చేయాలని ఆయన ప్రకటనలో కోరారు.

## స్కూలు విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ




ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న కంటి వెలుగు ప్రోగ్రాంలో భాగంగా అనిబిసెంట్ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులకు 35 మందికి కంటి అద్దాలను గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అధికారి కేజే రఘురామిరెడ్డి, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయుడు గుర్రప్ప, ఏఎన్ఎం జ్యోతి, ఆశలు పుష్పకుమారి మల్లేశ్వరి పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షులుగా ఇంజం ఆనంద్

రామసముద్రం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :



అన్నమయ్యజిల్లా రామసముద్రం మండల బిజెపి అధ్యక్షులుగా ఇంజం అనంద్‌కుమార్‌ను ఎన్నుకోవడ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సాయిలోకేష్‌కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్‌నాయుడు, జిల్లా జనరల్ సెక్రటరీ ఎల్లంపల్లి ప్రశాంత్, జిల్లా జనరల్ సెక్రటరీ ఆకుల క్రిష్ణమూర్తి, బిజెపి క్రిష్ణమూర్తి, మండల ఇన్‌చార్జ్ బాలసుబ్రమణ్యం యాదవ్, నెల్లూరుజిల్లా యువమోర్చా ఇన్‌చార్జ్ శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ భగవాన్, శేఖర్, మంజు శివ, క్రిష్ణ, సుబ్రమణ్యం, భాస్కర్, వెంకటేష్, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## రైలు నుంచి పడిన యువకుడికి గాయాలు

ముద్దనూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

మండలంలోని చింతకుంట సమీపంలో గురువారం హరిప్రియ ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి ప్రమాదవశాత్తు కింద పడి యువకుడికి గాయాలయ్యాయి. పంట పొలాల్లో పడి ఉండడంతో స్థానికులు గమనించి 108 వాహనానికి సమాచారం ఇవ్వగా వాళ్లు ఘటనా స్థలానికి చేరుకొని.గాయపడిన వ్యక్తి ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అర్జున్ (29)గా గుర్తించారు. చికిత్స కోసం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని 108 సిబ్బంది తెలిపారు.

## గుండ్లపల్లి మైక్రో వాటర్‌షెడ్ పనులు ఆదర్శవంతం




నీటి సంరక్షణ పై వాటర్షెడ్ యాత్రా ర్యాలీ

తంబళ్లపల్లె ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

మండలంలోని గుండ్లపల్లి మైక్రో వాటర్ షెడ్‌లో జరిగిన భూగర్భ జల అభివృద్ధి పనులు ఆదర్శవంతంగా ఉన్నట్లు వాటర్ షెడ్ పిఓ ఖాజా మొహిద్దీన్ కొనియాడారు. గురువారం వాటర్ షెడ్ చైర్మన్ పెద్ద శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వాటర్ షెడ్‌యాత్రలో భాగంగా చెట్లవారిపల్లె పాఠశాలలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పివో మాట్లాడుతూ గుండ్ల పల్లెలో 32 అభివృద్ధి పనులకు 45 లక్షలు కొండలకింద ట్రెంచీలు, ఫారం పాండ్లు, రాతి కట్టడాలు, పర్కులేషన్ ట్యాంకులు, కందకాలు, మినీ ఫర్కులేషన్ ట్యాంకులు, కెవిన్ పనులు చేపట్టినట్లు చెప్పారు. వాటర్ షెడ్ పథకంలో రైతులకు కావలసిన వ్యవసాయ, పశు పోషణకు పనిముట్లు పంపిణీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. భూగర్భ జలాల పెంపుపై రైతులకు వీడియో ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలు నినాదాల ప్లకార్డులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో పిఓ మొక్కలు నాటి వాటర్ షెడ్ యాత్ర ను ముగించారు. ఈ కార్యక్రమంలో టిఏలు మేఘనాథ్, దీపక్, జేఈ పవన్ కుమార్ అన్నగారి పల్లి, గంగిరెడ్డిపల్లి,వాటర్షెడ్ చైర్మన్లు, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి ఆకస్మిక తనిఖీ



యర్రగుంట్ల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మండల పరిధిలోగల చిలమకూరు ప్రభుత్వ ఆసుపత్రిని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడారు. వారికి కావలసిన సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆయన అన్నారు. రోగులకు ఎప్పుడు వైద్యులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించండి



యర్రగుంట్ల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

నగర పంచాయతీ పరిధిలోని ఒకటో వార్డు లోని ప్రకాష్ నగర్ లో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని గురువారం మున్సిపల్ కమిషనర్ ను వార్డ్ కౌన్సిలర్ మోపూరు తెరిసా కలిసి వినతి పత్రం ఇచ్చారు. వారికి రోడ్డు సమస్య, నీటిపైపు లైన్ సమస్య .కరెంటు లైన్ల సమస్య, కమ్యూనిటీ హాల్ మరమ్మతు సమస్యలు ఉన్నాయని కొన్ని నెలలుగా అర్జీలు ఇచ్చినప్పటికీ నిమ్మకు నీలెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని సమస్య పరిష్కారం దిశగా అడుగు వేయాలని కోరుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ పార్లమెంటరీ కార్యదర్శి వర డేవిడ్, కౌన్సిలర్ ఆలీ పాల్గొన్నారు.

వామికొండ పెండింగ్ పనులను

## వంద రోజుల్లో పూర్తి చేస్తాం



ముద్దనూరు, యర్రగుంట్ల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని ముద్దనూరు మండలం మాదన్నగారిపల్లెలో రైతులతో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, తెదేపా ఇంచార్జ్ భూపేష్ రెడ్డి ,అధికారులతో కలిసి ముఖాముఖి కార్యక్రమం గురువారం నిర్వహించారు. వామికొండ రిజర్వాయర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి వెంకటరామయ్య మాట్లాడుతూ 2020 నాటికి వామికొండ రిజర్వాయర్ 1.65 టీఎంసీ నీటిని నిల్వ చేసే సామర్థం కలిగి ఉందని, ప్రస్తుతం 1.06 టీఎంసీలు నీటి నిల్వ ఉన్నాయని, ఈ వామికొండ రిజర్వాయర్ ద్వారా మూడు మండలాలలోని తొమ్మిది గ్రామాలలోని 10,000 ఎకరాలకు నీరు అందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అదినారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతులు బాగుండాలనే ఉద్దేశంతోనే వారికి త్రాగు, సాగునీరు అందించాలని పనులు పూర్తిచేసి అందరికీ నీళ్లు ఇవ్వడమే తమ ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వామికొండ సాగర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరామయ్య, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి సురేష్ కుమార్, ముద్దనూరు తాసిల్దార్ వరద కిషోర్ రెడ్డి, ఎర్రగుంట్ల తాసిల్దార్ శోభన్ బాబు, వీఆర్వోలు మరియు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దు

రాయచోటి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో మానసిక ఒత్తిడికి గురికావద్దని దేశ ప్రగతికి మీరే మూల స్తంభాలని విఆర్డియెస్ సురేంద్రారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక కస్తూరిబా గురుకుల పాఠశాలలో విఆర్డియెస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పోటీ పరీక్షల్లో భయం అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు వెళ్తే ప్రగతి సాధిస్తారన్నారు. విద్య పైనే దృష్టి కేంద్రీకరించాలని అపుడే విజయాలు సొంతమవుతాయని తెలిపారు. త్వరలోనే వార్షిక పరీక్షలు ఉన్న నేపథ్యంలో మానసిక ఒత్తిడికి లోను కాకుండా సకాలంలో నిద్రపోవాలని వ్యాయామం, యోగా చేయడం ద్వార మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దివ్య, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



## జగన్ ప్రభుత్వంలో కేంద్ర పథకాల నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త )

జగన్ ప్రభుత్వ హయాంలో దుర్వినియోగమైన కేంద్ర పథకాల నిధులపై విచారణ చేపట్టాలని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు పోతుగుంట రమేష్ నాయుడు విజ్ఞప్తి చేశారు. గురువారము రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నిధులు విచ్చలవిడిగా దుర్వినియోగమయ్యాయని ఆరోపించారు. అవన్నీ ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటపడుతున్నందున వాటన్నిటి పైన సమగ్ర విచారణ జరిపించి ఆ నిధులు ఎక్కడికి వెళ్లాయి, ఏం చేశారన్న దానిపై నిగ్గు తేల్చేందుకు ఒక నిపుణుల కమిటీ వేసి సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. వైద్య కళాశాలలకు వస్తే అరకొరగా తను దిగిపోయే సమయంలో బిల్డింగులు తూతూ మంత్రంగా కట్టి ఎలాంటి సామాగ్రి ఏర్పాటు చేయకుండా గాలికి వదిలేశారన్నారు. కేంద్రం నిధుల మళ్లింపు విషయంలో, సమగ్ర శిశు అభియాన్ పథకంలో స్వచ్ఛ భారత్ మిషన్ నిధులు విషయంలో, శ్యాంప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్లో ఇలా అనేక రకాల కేంద్ర ప్రభుత్వం నిధులను పూర్తిగా పక్కదార్లు పట్టించి పేద ప్రజలకు రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి విషయంలో పూర్తిగా నిధులు దుర్వినియోగం చేయడమే కాకుండా రాష్ట్ర అభివృద్ధికి కుంటుపడే విధంగా వ్యవహరించి సుమారు 1.83 కోట్ల కుటుంబాలకు నష్టం జరిగే విధంగా వ్యవహరించారు. కాబట్టి వీటన్నిటి పైన సమగ్ర విచారణ జరిపించాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు వివి రమణ, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. పాపయ్య, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమణ, బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్, బిజెపి మండల కార్యదర్శి సుబ్రహ్మణ్యం నాయుడు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. సూర్య చంద్ర బిజెపి నాయకులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక దశలోనే సామర్థ్యాలను పెంపొందించాలి



సాల్ట్‌పై అంగన్వాడీలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పెద్దమండెం ఫిబ్రవరి 20 ప్రభాత వార్త

విద్యార్థులకు ప్రాథమిక దశరంటే అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని ఎంఈఓ మనోహర్ అన్నారు గత రెండు రోజులుగా కలుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ కార్యకర్తలకు ఎస్ ఏఎల్‌టి కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సాల్ట్ పై 120 రోజుల సర్టిఫికెట్లను అందించాలని తెలిపారు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి నాగవేణి మాట్లాడుతూ పిల్లల అభ్యసన ఎఫ్ ఎల్ ఎన్ ట్రైనింగ్ ద్వారా పెంపొందించవచ్చునని అన్నారు రెండు రోజుల కార్యక్రమంలో మండల అంగన్వాడీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్పీలు గురునాథ. మదన్ శివకుమార్ ఐసీడీఎస్ సూపర్వైజర్లు నౌజియా బేగం నాగలక్ష్మి జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ రామచంద్ర మండల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలు శిక్ష.

కలకడ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :



అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలు శిక్ష పడినట్లు ఎస్సై రామాంజనేయులు తెలిపారు. మండల సరిహద్దులో గతంలో ఎస్ఐ తన సిబ్బందితో డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తున్న వ్యక్తులను పరీక్షలు నిర్వహించగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన రాయచోటికి చెందిన మహబూబ్ బాషా మహాల్ కు చెందిన పెద్ద రెడ్డప్ప అను ఇద్దరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరవలిసినట్లు తెలిపారు. గురువారం కోర్టులో విచారణ నిర్వహించిన వాల్మీకిపురం.జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ గురు అరవిందు డ్రంక్ అండ్ డ్రైవ్ కు కారకులైన ఇద్దరికీ ఒక్కొక్కరికి 16 వేల రూపాయలు వంతున 32 వేల రూపాయలు జరిమానా విధించి వారం రోజులు పాటు జైలు శిక్ష విధించినట్లు తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ముత్యాలు,యూనస్ ఇమ్రాన్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## మాలల సింహ గర్జన జయప్రదం చేయండి



అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలు పంపిణీ

వాల్మీకిపురం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

ఎస్సీ వర్గీకరణ క్రిమిలేయర్ ను వ్యతిరేకిస్తూ మార్చ్ 23వ తేదీన తిరుపతి నగరంలో నిర్వహించు రాయలసీమ మాలల సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని మాల మహానాడు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చింతపర్తి శివయ్య జిల్లా ఉపాధ్యక్షులు వెంకటస్వామి పిలుపునిచ్చారు ఈరోజు వాల్మీకిపురం అంబేద్కర్ విగ్రహం దగ్గర బహిరంగ సభ కరపత్రాలను మాల మహానాడు నాయకులు ఆవిష్కరించారు. ఈ ఎస్సీ వర్గీకరణ ప్రభుత్వం నియమించిన కమిషన్లు రద్దు చేయాలని జనాభా దామాస ప్రకారం రిజర్వేషన్లు పెంచి ఇవ్వాలని బ్యాక్ లాగ్ పోస్టులు, కార్పొరేషన్ లోన్లు అన్నీ కూడా జనాభా ప్రకారం రిజర్వేషన్ పెంచి ఇవ్వాలని కోరారు మాలల సమస్యల పరిష్కారం కోరుతూ మార్చి 23వ తేదీ తిరుపతిలో జరుగు రాయలసీమ మాల సింహగర్జనకు ప్రతి ఇంటి నుండి ఉద్యోగస్తులు మేధావులు విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు అంబేద్కర్ వాదులు అందరూ పెద్ద సంఖ్యలో రావాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు శివారుపల్లె సుధాకర్, గాంధీ పేట రఘు, సి శ్రీనివాసులు, మండల అధ్యక్షులు జి నాగార్జున, ఉపాధ్యక్షులు మహేష్, మండల నాయకులు సి.వి రమణ, సూరి, సత్యం, సుధాకర, రమణ, శివ రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసిన జనసేన నాయకుడు

సుండుపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :



మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం ఉమ్మడి ఎన్డీయే కూటమి అభ్యర్థి మరియు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డిని ఆయన నివాసంలో జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ జనసేన శ్రేణులు పలువురు కూటమి నేతలతో కలిశారు. ఈ సందర్భంగా రామశ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం వ్యాప్తంగా పలు రకాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. నియోజకవర్గాలకు సంబంధించి సరిహద్దుల్లో ఉన్న జరికొన ప్రాజెక్ట్ తూము మరమ్మతులు తక్షణమే చేపట్టాలని వివరించారు అలానే రానున్న వేశవికాళాన్ని దృష్టిలో పెట్టుకుని సుండుపల్లి మరియు సంబేపల్లె మండలాలకు సంబంధించి త్రాగునీరు సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు నీటి సంఘం అధ్యక్షులు టి. ఆనందరెడ్డి, నంద్యాల సిద్దయ్య, రవీంద్ర, వేణు, శేఖర్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# పేదలకు ప్రాణం పోస్తున్న స్టెమి ఉచిత సేవలు

జిల్లాలో ఇప్పటి వరకు 23 మందికి ఈ సూది మందు

**పీలేరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**
ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా చేపడుతున్న స్టెమి వైద్య సేవలు పేదల పాలిట వరంగా మారాయి ఈ వైద్య సేవలతో చావు అంచుల దాకా వెళ్లి వచ్చిన వారికి తిరిగి జన్మించినంతగా భావిస్తున్నారు గుండెకు రక్త ప్రసరణ జరగకుంగా రక్త నాళాలు కొవ్వుతో నిడిపోవడంతో గుండె పోటుకు గురైన వారిని గంట లోపు ఆసుపత్రికి తీసుకొస్తే రూ.45 వేల విలువైన టెనెక్టేప్లేస్ ఇంజక్షన్ ఉచితంగా ఇచ్చి ప్రాణాలు కాపాడుతారు. ఈ సేవలు 2023 సెప్టెంబరులో రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి వచ్చినా దీని గురించి ఎవరికీ పెద్దగా తెలియరాలేదు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 23 మందికి ఈ ఇంజక్షన్ ఇవ్వగా 21 మంది పూర్తిగా కోలుకుని సాధారణ జీవితాన్ని గడుపుతున్నారు. ఇద్దరు మాత్రమే కొంత కాలానికి మృతి చెందారు. ఈ 18 నెలల కాలంలో ఈ చికిత్సకు 23 మంది మాత్రమే వినియోగించుకున్నారంటే ప్రజలకు దీనిపై ప్రజలకున్న అవగాహనేమిటో తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ వైద్య సేవలపై విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళుతోంది.

### అధిక ఒత్తిళ్ల కారణంగా పెరుగుతున్న బాధితులు

దైనందిన జీవితంలో ఎదురైయ్యే అనేక పని ఒత్తిళ్లు, అధిక రక్తపోటు, మధుమేహంతో పాటుగా అతిగా మద్యం సేవించడం, దూమపానం, ఇతర అలవాట్లు కారణంగా శరీరంలో అధిక కొవ్వు పేరుకుపోయి వయసుతో సంబంధం లేకుండా చిన్నాపెద్దా అనే తేడా లేకుండా గుండె జబ్బులకు గురవుతున్నారు. ఈ క్రమంలో వైద్యం కోసం ఆసుపత్రులకు వెళితే రూ. లక్షల్లో ఫీజులు చెల్లించుకోవాల్సి వస్తోంది. అయినా కూడా గుండె వైద్య నిపుణులు అందుబాటులో లేకపోవడం, చికిత్స అందించడంలో ఆలస్యం కావడం తదితర కారణాలతో మృత్యువాత పడాల్సి వస్తోంది గుండె పోటుకు గురైన వారికి తొలి గంట సమయం అత్యంత ఖరీదైందని వైద్యులు చెపుతుంటారు. ఈ లోపు అవసరమైన చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడినట్లువుతుంది. గుండె వైద్య నిపుణులు అందుబాటులో లేకపోవడం, చికిత్స అందించడంలో ఆలస్యం కావడం తదితర కారణాలతో మృత్యువాత పడాల్సి వస్తోంది. గుండె పోటుకు గురైన వారికి తొలి గంట సమయం అత్యంత ఖరీదైందని వైద్యులు చెపుతుంటారు. ఈ లోపు అవసరమైన చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడినట్లువుతుంది.




### టెనెక్టేప్లేస్ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్న ఆసుపత్రులు

జిల్లాలో వ్యాప్తంగా 10 ప్రభుత్వ ఆపుపత్రులలో ఈ సూది మందు అందుబాటులో ఉంచారు. వీటిలో రాయచోటి, రాజంపేట, పీలేరు, కోడూరు, ఎల్ఆర్ పల్లె, మహల్, వాల్మీకిపురం, కలికిరి, తంబళ్లపల్లె, బి కొత్తకోట ఆసుపత్రుల్లో గుండె పోటుకు గురైన వారికి అత్యవసరంగా ఇచ్చే టెనెక్టేప్లేస్ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ వైద్యాధికారులకు ఈ సూది మందు వినియోగంపై శిక్షణ ఇచ్చారు ఇందుకోసం ప్రతి ఆసుపత్రిలో ఒక బెడ్, ఈసీజీ, యంత్రం సౌకర్యాలతో స్టెమి గదిని ఏర్పాటు చేశారు. పేద, మధ్య తరగతి ప్రజానికం భయపడాల్సిన అవసరం లేకుండా, పెద్దపెద్ద ఆసుపత్రులు, కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

### అవగాహన కల్పిస్తున్నాం



జిల్లాలోని అన్ని ప్రాంతీయ ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రుల్లో ఈ ఇన్సక్షన్ అందుబాటులో ఉంటుంది. చాతి నొప్పితో ఆసుపత్రికి వచ్చేవారికి తొలుగ ఈసీజీ తీసి తీవ్రతను బట్టి ఇంజక్షన్ వేస్తారు ఇది రక్త నాళాల్లో రక్తం గడ్డ కట్టకుండా ప్రసరణ సజావుగా జరిగేందుకు దోహదపడుతుంది. రెండవ సారీ ఈసీజీ తీసి యాప్ ద్వారా గుండె వైద్య నిపుణుడికి పంపుతాం ఆయన సలహా మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం పెద్దాసుపత్రికి రెఫర్ చేస్తాం. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

డేవిడ్ సుకుమార్, డీసీహెచ్ఎస్, రాయచోటి.

# వలసలను, కరువును, ఆత్మహత్యలను నివారించాలంటే వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయాలి

**పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 20ప్రభాతవార్త:**
స్థానిక పోరుమామిళ్ళ ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుంచి పోరుమామిళ్ళ మండల కమిటి రైతుసంఘం ఆద్వర్యంల్లో వెలుగొండ ప్రాజెక్టుకు రాష్ట్ర బడ్జెట్లో 2వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించి పూర్తి చేసి పోరుమామిళ్ల కలసపాడు రైతాంగాన్ని ఆదుకోవాలని గురువారం పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ నుండి తాహసిల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీ ఉద్దేశించి ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 1996వ సంవత్సరంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి ఇప్పటికి 30 సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు ప్రాజెక్ట్ పూర్తి చేయలేదని శంకుస్థాపన చేసిన చంద్రబాబు నాయుడు 4 సార్లు సీఎంగా గెలిచి సీఎం హోదాలో ఉండి కూడా వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయలేకపోయారని వెలుగొండ ప్రాజెక్టుకు 400 కోట్ల రూపాయలు అంచనా వేసి నాలుగు లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని 20 లక్షల మందికి త్రాగునీరు అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఇన్నేళ్లు అవుతున్న ఇప్పటికీ చెంబుడు నీళ్ల కూడా అందించలేకపోయారని వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసి ఉంటే ఈ ప్రాంత వాసుల వలసలు ఆగిపోయేవని తెలిపారు. ఇప్పుడు 24 వ తారీఖున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ ప్రవేశం పెట్టబోతున్నట్లు చెబుతున్నారు. ఈ బడ్జెట్లో వెలిగొండ ప్రాజెక్టుకు 2000 వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. నిరసన అనంతరం తాహసిల్దార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి జిల్లా రైతు సంఘం నాయకులు యన్ .భైరవ ప్రసాద్ మహిళా సంఘం జిల్లా నాయకురాలు గౌసియా బేగం, రైతు సంఘం నాయకులు రవి పూసపాటి శ్రీనివాసులు నారాయణ శేషయ్య నాయుడు ప్రకాశం చిన్నయ్య ప్రసాదు, సాయి బీబీ, మేరీ తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం ఇస్తున్న నేతలు

# రైతులతో సమావేశం



**వీరపునాయునిపల్లి ఫిబ్రవరి 20 , ప్రభాతవార్త**
మండలంలో జాతీయ రహదారికి సంబంధించి భూ సేకరణలో భాగంగా గురువారం జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ రైతులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఆమోదయోగమైనటువంటి డబ్బులను పట్టిస్తామని తెలిపారు తంగడపల్లి గ్రామంలో వ్యవసాయ భూమికి సంబంధించి ఎకరాకు 23 లక్షలు అదేవిధంగా రోడ్డు పక్కన ఉన్నటువంటి భూమికి 30 లక్షలు నష్టపరిహారం వచ్చే విధంగా చూస్తానని తెలిపారు అదేవిధంగా ఇందుకూరు గ్రామానికి ఎన్ని జాతీయ రహదారికి భూములు కోల్పోయిన రైతులకు 27 లక్షలు కీర్తి పల్లె 22 లక్షలు అనిమెల వ్యవసాయ భూమికి 28 లక్షలు రోడ్డు పక్కన ఉన్నటువంటి భూమికి 36 లక్షలు s.palagiri 28 లక్షలు ఉరుటూరు 11 లక్షలు నష్టపరిహారం వచ్చే విధంగా చూస్తామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో చిన్నయ్య ఎమ్మార్వో లక్ష్మీదేవి si మంజునాథ్ ప్రజలు పాల్గొన్నారు.

# సర్వేను సక్రమంగా నిర్వహించాలి



**దువ్వూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఫోర్ సర్వేను సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సర్వే నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులకు, వీఆర్వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో 20శాతం నిరుపేద కుటుంబాలను గుర్తించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. 20శాతం అతి పేదలను గుర్తించి వారి యొక్క వివరాలు సేకరించాలన్నారు. సర్వే కార్యక్రమంలో 27ప్రశ్నలు ఉంటాయని వాటి ద్వారా సమాధానం సేకరించాలన్నారు. ఈ సర్వే కార్యక్రమాన్ని మార్చి 2వ తేదిలోగా పూర్తి చేయాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది ఈ సర్వే కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.

# రైతులకు అందుబాటులో యూరియా

**దువ్వూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన దువ్వూరులోనూ, రైతు సేవా కేంద్రాలలోనూ రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచామని మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రమైన దువ్వూరులోని రెండు దుకాణాలకు 30టన్నుల యూరియా సరఫరా అయిందని అన్నారు. అలాగే మండలంలోని దువ్వూరు, జిల్లెల్ల, నీలాపురం, పెద్దజొన్నవరం, గుడిపాడు తదితర రైతు సేవా కేంద్రాలకు శుక్రవారం యూరియా అందుబాటులో ఉంటుందన్నారు. సుమారు 3వేల బస్తాల యూరియా వచ్చేందుకు అవకాశం ఉందని యూరియా విశయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర మేరకు యూరియాను కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. గురువారం జిల్లాలోని రైతు సేవా కేంద్రంలో యూరియా పంపిణీని ఆయన పర్యవేక్షించారు.

# నిత్యపూజేశ్వర కోన రహదారి పనులు

**సిద్దవటం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అత్యవసర నిధుల నుంచి మంజూరు చేసిన రూ.5లక్షలతో నిత్యపూజ కోనకు వెళ్లే రహదారి పనులను ఆర్అండ్‌బీ అధికారులు చేపట్టారు. ఈనెల 25, 26, 27 తేదీల్లో మహాశివరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ మేరకు నిత్యపూజకోనకు వెళ్లే రహదారి దెబ్బతిన్న ప్రాంతాలను గుర్తించి ఆర్అండ్‌బీ అధికారులు గురువారం పనులు చేపట్టారు. ఆశ్రమం దగ్గర నుంచి 9 కి.మీ వరకు నూతిరాయికోన, పంచలింగాల వరకు పనులు చేపడుతున్నారు. దెబ్బతిన్న రహదారి నందు వాహనదారులకు భక్తులకు ఇబ్బంది లేకుండా గుంతలలో గ్రావిల్ అమర్చి చదును చేపట్టారు. రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగింపు పనులు జరుగుతున్నాయి. పంచలింగాల గుడి వద్ద తాత్కాలికంగా మరుగుదొడ్లు, టాయిలెట్ల గదులు ఏర్పాటు చేశారు. దెబ్బతిన్న రహదారుల రోడ్ల మరమ్మతులపై ఆర్అండ్‌బీ ఏఈ గంగిరెడ్డిని వివరణ కోరగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నిత్యపూజకోన వెళ్లే రహదారి దెబ్బతిన్న ప్రాంతాలను గుర్తించి పంచలింగాల వరకు రూ.5లక్షల నిధులతో గుత్తేదారునికి పనులు అప్పగించామని ఈ పనులు ఆదివారం లోపు పూర్తవుతాయని ఆయన తెలిపారు.



# సమాజం పట్ల అవగాహణ కలిగి ఉండాలి

**ఖాజీపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఖాజీపేట నందు గురువారం నాడు కడప మహిళా పోలీస్ స్టేషన్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్స్పెక్టర్ ఇదురు బాష ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా బాల ల పరిరక్షణ విభాగం వారితో కలిసి విద్యార్థులకి యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ మరియు బాలలకు సంబంధించిన చట్టాలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఇదురు బాషా మాట్లాడుతూ పిల్లలు సమాజం పట్ల మరియు సమాజంలో జరుగుతున్న విశయాలపైన అవగాహణ కలిగి ఉండాలని అదేవిధంగా మంచి చెడుల గురించి తెలుసుకోవాలని, చెడుకు దూరంగా ఉంటూ జీవితంలో అనుకున్న వాటిని సాధించే దిశగా కృషి చేయాలని, అలాగే పిల్లలు అందరూ మంచి స్పర్శ, చెడు స్పర్శ పట్ల అవగాహణ కలిగి ఉండాలని అలాగైతేనే తమకు తాము రక్షించుకోగలరని, సత్ప్రవర్తనతో మెలగాలని ఎటువంటి ఆకర్శణలకు, ప్రలోభాలకు గురి కావద్దని అదేవిధంగా ఈవ్‌టీజింగ్, పీఓసీఎస్ఓ యాక్ట్, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ వంటివి తెలియజేశారు. ఖాజీపేట మండల ఏంఈఓలు నాగ స్వర్ణలత, సత్య నాగరాజులు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో కౌమర దశలో ఉన్నటువంటి పిల్లలు ఆకర్శితులు అవుతూ ఉంటారు అని, కాబట్టి జాగ్రత్తగా నడుచుకోవడంతో పాటు సత్ప్రవర్తనతో మెలగాలని తెలియజేశారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ జి.మహేష్ మాట్లాడుతూ 18సంవత్సరాల లోపు ఉన్నటువంటి పిల్లలకు ప్రత్యేకంగా బాలల న్యాయం చట్టం ఉందని మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా 18సంవత్సరాలలోపు ఉన్నటువంటి పిల్లలందరూ ఈ చట్టం పరిధిలోకి వస్తారని, పిల్లలు తమ సమస్యలను చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098కి ఫోన్ చేసి సహాయం పొందవచ్చని తెలియజేశారు. అదేవిధంగా పిల్లలకు సమస్యలు వచ్చినప్పుడు ఎలా ఎదుర్కోవాలి అనే విశయంపై పిల్లలతో చెప్పించి వారిని భాగస్వామి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ మరియు ఉపాధ్యాయులు, మీ కోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు విష్ణువర్ధన్ పాల్గొనడం జరిగింది.



# జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్‌కు శుభాకాంక్షలు



**రాయచోటి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**
జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ, అనంతపురం నూతన వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ హెచ్. సుదర్శన్ రావుని, గురువారం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల యజమాన్యం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసింది. ఈ సందర్భంగా శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపల్డాక్టర్ వి. బాలాజీ మరియు సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ హీరా రాజ్ పుత్, జె ఎన్ టీ యూనివర్సిటీ, అనంతపురం వైస్ ఛాన్సర్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో అకడమిక్ ,కరి కులం అంశాలను పెంపొందించి ఉత్తమ ఫలితాలను సాధించాలని, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్లేస్మెంట్ ట్రైనింగ్ అంశాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఉద్యోగ అవకాశాలను విద్యార్థిని విద్యార్థులకు మెరుగుపరచాలని సూచించారని వివరించారు. జేఎన్టీయూ రిజిస్ట్రార్ ప ప్రొఫెసర్ కృష్ణయ్య, డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ ఆడిట్ ప్రొఫెసర్. దుర్గా ప్రసాద్ ,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఏ.పీ. శివకుమార్, యూనివర్సిటీ అధికారులను కలిసి సలహాలు సూచనలు తీసుకున్నామని వివరించారు.

# ప్రతి ఏటా ఎల్ఐసిలో నియామకాలు




**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**
ఎల్ఐసిలో నూతన నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఉద్యోగులు చేస్తున్న గంట సమ్మె రాజంపేటలో కూడా జరిగింది. సమ్మె సందర్భంగా వివిధ ఉద్యోగ సంఘాల నేతలు ప్రభుత్వ వ్యతిరేక నిర్ణయాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్ఐసిలో గత ఏడేండ్లలో 15 వేల మంది ఉద్యోగులు తగ్గారని,సంస్థ కోసం పాలసీదారుల కోసం తక్షణం నూతన నియామకాలు చేపట్టాలని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం రాజంపేట బ్రాంచి కార్యదర్శి జి.రామక్రిష్ణా రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక బ్రాంచి కార్యాలయం ఎదుట బ్రాంచి అధ్యక్షుడు పి.సుభాష్ చంద్ర ఆధ్వర్యంలో ఒక గంట దేశవ్యాప్త సమ్మె కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇన్సూరెన్స్ రంగం రూపురేఖలు మారిపోతున్న దశలో ప్రభుత్వ నిర్ణయాలు ఆందోళనకరంగా ఉన్నాయన్నారు. నూతన తరం పాలసీదారుల ఆకాంక్షల మేరకు పనిచేయాలంటే ఉన్నత విద్యావంతులైన, హైటెక్ పరిజ్ఞానం ఉన్న యువత నూతన ఉద్యోగులుగా నియమించుకోవాల్సిన అవసరం ఎల్ఐసికి ఉందన్నారు. యూపీఎస్సీ తరహాలో ప్రతి ఏటా ఎల్ఐసి లో అవసరమైన మేరకు నియామకాలు చేపట్టాలన్నారు. ఈ ఒక్క గంట సమ్మె కార్యక్రమంలో యూనియన్ల నాయకులు గంగాధర్, రాఘవేంద్ర, రాంప్రసాద్, చంద్రమోహనరెడ్డి, రామచంద్రరావు, మహబూబ్ బాషా,రాజశేఖరరెడ్డి,జి. వి.సుబ్బయ్య, ఖాదర్ బాషా, విజయమోహనరెడ్డి, లక్ష్మీనారాయణ, భాస్కర్, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**బద్వేలు, ఫిబ్రవరి 20 , ప్రభాతవార్త**
కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (కాట్వా) ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం నందు దాదాపు 150 మంది ఇంటర్మీడియట్ విద్యార్థినిలకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. జరగబోయే పబ్లిక్ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని పరీక్ష సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని ఆ సంఘం నాయకులు రవిశంకర్ తెలిపారు. ప్రిన్సిపల్ సునీత మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులకు కాట్వా తరపున పరీక్ష సామాగ్రిని పంపిణీ చేయడం అభినందనీయమని ఆమె విద్యార్థినిల తరపున వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కాట్వా నాయకులు తుడిమెల్ల వెంకటసుబ్బయ్య, మానుగుంట శివకుమార్, సింగసాని కిరణ్, గుర్రం హరికృష్ణలు మాట్లాడుతూ బద్వేల్ కాట్వా ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం చదువుతున్న బీద విద్యార్థినీ, విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తామని, అదేవిధంగా భవిష్యత్తు చదువుకు ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. ఈరోజు బాలురు ఉన్నత పాఠశాల బద్వేల్ నందు 30 మంది విద్యార్థినులకు, గురుకులం నందు 150 మంది విద్యార్థినులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశామని తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.

# భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు పరిశీలన



**బద్వేలు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**
బద్వేల్ మండలం లంకమల్ల అటవీ ప్రాంతంలో వెలసిన లంకమల్లేశ్వర గురువారం నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త రితీష్ కుమార్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఎండోమెంట్ అధికారి రామలింగారెడ్డి, చైర్మన్ బీరం చంద్రశేఖర్ రెడ్డి లు ఆయనకు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు అర్చకులు అందజేసారు. శివరాత్రి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం రహదారిని మరియు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు ఆయన పరిశీలించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూసుకోవాలని ఏర్పాట్లపై నూతనంగా ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డిని రితీష్ కుమార్ రెడ్డి అభినందించారు. అనంతరం పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రితీష్ కుమార్ రెడ్డి పర్సనల్ సెక్రటరీ బీరం రాజశేఖర్ రెడ్డి, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు

# రుణాలకు ఇంటర్వ్యూలు

**మదనపల్లె, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**
మదనపల్లె ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం బీసి కార్పోరేషన్ లోన్లకు ఇంటర్వ్యూలుఉ ప్రారంభమయ్యాయి. మండలంలో మొత్తం 143 యూనిట్లు ఉండగా 1580 మంది ధరఖాస్తు చేసుకొన్నారు. వారికి ఎంపిడిఓ తాజ్‌మస్రూర్ ఆధ్వర్యంలో స్టేట్‌బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, ఆంధ్రాబ్యాంకు, సప్తగిరి గ్రామీణ బ్యాంకుల మేనేజర్ల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలతో ఎంపిడిఓ కార్యాలయం సందడి నెలకొంది.

# ప్రకృతి వ్యవసాయ స్టాల్ ప్రారంభం



**చిన్నమండెం ఫిబ్రవరి ప్రబాతవార్త:**
మోడల్ మండలమైన చిన్నమండెం పడమటికోన యూనిట్ పరిధిలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటల స్టాల్‌ను డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు మోడల్ మండల్ టీం లీడ్ చందురెడ్డి, మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ పద్మావతి, యంటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో చిన్నమండెం స్టేట్ బ్యాంక్ పక్కన APCNF వనరుల కేంద్రం నందు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్‌ని ప్రారంభించడం జరిగింది, చందురెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన తాజా కూరగాయలు ఆకుకూరలు, ధాన్యంపరమైనటువంటి ఉత్పత్తులు పొడులు నాణ్యంగా మంచి ప్యాకింగ్ చేసి వినియోగదారులైన ప్రతి కుటుంబానికి ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులని అందించాలని ఒక లక్ష్యంతో ఈ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ని ప్రారంభించామని తెలియజేశారు. పవన్ మాట్లాడుతూ ప్రతి మండల కేంద్రాల్లో మరియు ఆరోగ్య కేంద్రాల్లో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్‌ని ఏర్పాటు చేస్తూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను అందిస్తూ మంచి పౌష్టికర ఆహార ఉత్పత్తులను అందించే కార్యక్రమం డిపిఎం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో, వ్యాల్యూ చైన్ చంద్రశేఖర్, యూనిట్ ఇంచార్జ్ రెడ్డి కళావతి, పడమటి కోన యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు

# మంత్రిని కలిసిన ఇన్చార్జి తహసిల్దార్

**రాయచోటి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**



మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని గురువారం రాయచోటి పట్టణంలోని స్టేట్‌గెస్ట్ హౌస్ నందు రాయచోటి ఇన్చార్జి తహసిల్దార్ నరసింహ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వైఎస్ఆర్సిపి నాయకులు పేద రైతుల భూములు ఫ్రీ హోల్డ్ పేరుతో తక్కువ రేటుకు కొనుగోలు చేసుకుని చాలా అక్రమాలు జరిగాయని వాటిపైన ప్రస్తుత దృష్టి సారించి నిజమైన రైతులకు అర్హులైన రైతులకు తగి న్యాయం చేయాలని తాసిల్దార్‌కు సూచించారు అదేవిధంగా రాయచోటి పట్టణంలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయనకు తెలిపారు.

# విద్యార్థుల్లో అక్షరాస్యతకు పునాది వెయ్యాలి

### జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి షమీవుల్లా



**పీలేరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**
చిన్నారుల అక్షరాస్యతకు పూర్వ ప్రాథమిక పాఠశాలల్లోనే పునాది వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నమయ్య జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి షమీవుల్లా తెలిపారు. పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు జ్ఞాన జ్యోతి కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలకు 120 రోజుల సర్టిఫికెట్ ప్రోగ్రామ్ లో భాగంగా పీలేరు మండల అంగన్ వాడీలకు మొదటదశ మొదటి మూడు రోజుల శిక్షణా కార్యక్రమం పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ,మండల విద్యాశాఖ అధికారి వై. లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి పరిశీలకులుగా సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్ట్ అకడమిక్ మానిటరింగ్ అధికారి షమీ వుల్లా ఖాన్ హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల్లో పునాదిగా అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం బాగా అభివృద్ధి చెందితే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందన్నారు. విద్యార్థుల్లో సమస్యల పరిష్కార భావన పెంపొందించాలని, ప్రతి విద్యార్థిలో ఆత్మస్థైర్యాన్ని మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసు మధ్యలోనే పెంపొందించి వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని చెప్పారు. దానికి అందరూ తాము శిక్షణలో నేర్చుకున్న విషయాలను అంగన్వాడి కేంద్రాల్లో అమలుపరచాలని సూచించారు. అలాగే కోర్సు యొక్క ప్రాముఖ్యతను, పూర్వ ప్రాథమిక విద్య యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజి నటరాజన్, రీసోర్చ్ పర్సన్స్ గా ఉపాధ్యాయులు ఓబుల్ రెడ్డి, సురేష్ బాబు, రేఖ, సూపర్వైజర్లు స్వరూప, అక్కయ్య, స్వర్ణ, ఉమ, సి.ఆర్పీ జలకనూరి మురళీధర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికి ఇంటి స్థలాలు ఇస్తాం


తహసిల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

**పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**
అర్హులైన ప్రతి జర్నలిస్ట్ కు ఇంటి స్థలాలు ఇస్తామని తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం పోరుమామిళ్ల కాశినాయన, కలసపాడు, బి.కోడూరు మండలాల్లో ప్రస్తుతం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తహశీల్దార్ ను కలిసి ఇంటి పట్టాలు మంజూరు చేయమని వినతి పత్రం అందజేశా రు. అందుకు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో పనిస్తున్న జర్నలిస్టుల కు ఇంటి స్థలాలకు పట్టాలు మంజూరు చేస్తామన్నారు.దాదాపు 40 మంది జర్నలిస్టులు ఉన్నారని వారికి ప్రభుత్వ పరంగా,యాజమాన్యం ఎలాంటి సాయం లేదని కూటమి ప్రభుత్వం ఏర్పాడ్డాక తెలుగుదేశం పార్టీ బద్వేలు నియోజకవర్గ సమ న్వయకర్త రితీష్ రెడ్డి మమ్ములను గుర్తించి ఇంటి స్థలాలు మంజూరు హామి ఇచ్చారని,వారి హామీ మరి యు ప్రభుత్వ నిబంధనల మేరకు మాకు మీరు ఇంటి స్థలాలు మంజూ రు చేసి ఆదుకోవాలని జర్నలిస్టులు కోరారు.అందుకు ఆయన ప్రత్యేక చొరవ తీసుకుని అందరికి న్యాయం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్ పంపిణీ

**కురబలకోట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**



గ్రామ పంచాయితీలోని పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న వారికి యూనిఫామ్స్‌తో పాటు సబ్బుల, ఆయిల్, టవల్, చెప్పులు పంపిణీ చేసినట్లు సెక్రటరీ శేషగిరికుమార్, సర్పంచ్ సుజాతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం శుభ్రం చేయాలంటే కార్మికులు చాలా ముక్యమన్నారు. వారికి ఈ సంవత్సరం నుంచి గౌరవ వేతనం రూ.1000లు పెంచుతున్నట్లు తెలిపారు. ఆ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.